సిగ్నల్ జంప్ చేస్తున్న వాహనదారులు

సిగ్నల్స్‌ను పట్టించుకోరా?

నర్సాపూర్, జూలై 10: కొన్ని రోజుల క్రితం నర్సాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయలేదు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం సిగ్నల్స్ బాగు చేయించారు. ఇప్పుడు చౌరస్తాలో రెడ్ సిగ్నల్ పడినా ఏ మాత్రం బాధ్యత లేకుండా జంప్ చేస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ప్రయాణికులు సిగ్నల్స్ వద్ద బాధ్యతగా నడుచుకుంటూ, తోటి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించొద్దని కొందరు కోరుతున్నారు.

గ్రూప్-1 మెయిన్ పరీక్షకు ఉచిత శిక్షణ

మెదక్ మున్సిపాలిటీ, జూలై 10: బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్ పరీక్షకు 150 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించిన సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ www.tgbcstudycircle.gov.in వెబ్ సైట్ ద్వారా ఈనెల 19వ తేదీ వరకు అందజేయాలని కోరారు. వివరాలకు 08455-277015, 9949592991 నంబర్లలో లేదా సంగారెడ్డిలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ముస్లిం, క్రిస్టియన్స్, సిక్కులు, జైనులు, పార్శి అభ్యర్థులకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి తెలిపారు. అభ్యర్థులు 040-23236112 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

కుకింగ్ పోస్టులకు దరఖాస్తులు

రామాయంపేట, జూలై 10: తెలంగాణ మాడల్ స్కూల్‌లో వంట మనుషుల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రత్యేక అధికారి అనురాధ పేర్కొన్నారు. మాడల్ స్కూల్‌లో వంట చేసేందుకు అనుభవజ్ఞులైన మహిళలు తమ దరఖాస్తులను ఈనెల 12వ తేదీ వరకు మాడల్ స్కూల్‌లో అందజేయాలన్నారు. మూడు పోస్టులు ఖాళీ ఉన్నాయని, పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు, వంటలు చేసే వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రమేశ్ (ఫైల్)

పెద్దశంకరంపేట, జూలై 10: కారును వెనక నుంచి బైక్ ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పెద్దశంకరంపేట మండలంలోని 161 జాతీయ రహదారిపై కోలపల్లి శివారులో బుధవారం జరిగింది. ఏఎస్సై విఠల్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... అల్లాదుర్గం మండలం అప్పాజిపల్లి తండాకు చెందిన వడిత రమేశ్(28) ద్విచక్ర వాహనంపై పెద్ద శంకరంపేటకు వస్తున్నాడు. హైదరాబాద్ నుంచి నారాయణఖేడ్‌కు వెళ్తున్న కారు వెనక భాగంలో బైకుతో ఢీకొట్టాడు. దీంతో వడిత రమేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే ఏఎస్సై విఠల్, పోలీస్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సాయం అందజేత

చిలిపిచెడ్, జూలై 10: చిలిపిచెడ్ గ్రామానికి చెందిన ఎరుకల పెంటయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎరుకల సంఘం మండల ఉపాధ్యక్షుడు ఎల్లదాసు, సభ్యులు కలిసి మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST

I, CHINTAMANI JAHNAVI, D/o. Thirumala Chary, R/o. H.No. 12-43/1, Gajwel Town, Gajwel Mandal, Siddipet District, TS. Lost My Original Intermediate Memorandum of Marks of the Intermediate Public Examination held in the Month of March 2021 with Registered No. 2159237748, Certificate Sl.No. G308024, issued through Sri Chaitanya Junior Kalasala, Nizampet Village, Bhachupally Mandal was Lost by me while travelling on a Auto from Pregnapur to Gajwel. If anyboyd found, please Contact: 8374749939

WATER PROOFING

★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273. NT-326124

నలంద గోల్డెన్ ఆఫర్

★ ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG. అక్టోబర్ పరీక్షల్లో 100% పాస్ గ్యారంటీ, 10th, ఇంటర్ ఫెయిల్ అయితే రీకౌంటింగ్ ద్వారా పాస్. ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Ph: 8019383310. NT-325878

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బడి భోజనం వద్దు.. ఇంటిదే ముద్దు

కొద్దిమంది విద్యార్థులు మాత్రమే తింటున్న అక్షయ పాత్ర భోజనం

విద్యార్థులకు వడ్డించే గడ్డలు కట్టిన, మెత్తటి అన్నం

ఇంటి నుంచి తెచ్చుకున్న టిఫిన్‌లోని భోజనాన్ని తింటున్న విద్యార్థులు

- గడ్డలు కట్టిన మెత్తటి అన్నం తినలేమంటున్న విద్యార్థులు
- రోజూ పప్పు, సాంబర్ మాకొద్దంటున్న విద్యార్థులు
- అక్షయపాత్ర భోజనం నచ్చక ఇంటి నుంచే భోజనం
- 90 శాతం విద్యార్థులు తెచ్చుకుంటున్న వైనం
- అన్నం నేలపాలు..ప్రజాధనం వృథా
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- గొంతులో దిగకున్నా సగం ఆకలి తీర్చుకుంటున్న విద్యార్థులు

నర్సాపూర్, జూలై 10: సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బడిబాట నిర్వహిస్తున్నది. దీంతో పాటు విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తున్నది. అంతా బాగున్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా పాఠశాలల్లో అక్షయపాత్ర వారు పెట్టే భోజనం విద్యార్థులకు నచ్చడం లేదు. దీంతో వారు ఇంటి నుంచి భోజనం తెచ్చుకుంటున్నారు. ఇది నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌లో నిత్యం జరుగుతున్న తంతు. ఈ పాఠశాలలో 283 మంది విద్యార్థులు, 13 మంది ఉపాధ్యాయులున్నారు.

సాంబర్ మెతుకులే బిక్కాయే..

మొదట్లో వంటలు బాగానే ఉండేవి. మెనూ ప్రకారం భోజనం అందించారు. రానురాను పరిస్థితి దారుణంగా మారింది. వారు తీసుకొచ్చే అన్నం మెత్తగా, గడ్డలు కట్టి, పలుకుగా ఉండడంతో విద్యార్థులు తినలేక సగం ఆకలితో అలుమటిస్తున్నారు. కూరగాయలు పెట్టకుండా రోజూ సాంబర్, పప్పు పెడుతుండడంతో తినలేని దుస్థితి. ప్రభుత్వ మెనూ ప్రకారం ప్రతిరోజూ ఆకుకూర, పప్పు లేదా సాంబర్, స్నాక్స్ అక్షయపాత్ర వారు అందజేయాలి. కానీ వాటన్నింటికీ మంగళం పాడి, కేవలం పప్పు, సాంబర్‌తోనే సరిపెడుతున్నారు. అక్షయపాత్ర వారు పెట్టే మధ్యాహ్న భోజనం నచ్చక 90శాతం మంది విద్యార్థులు టిఫిన్ బాక్సులను ఇంటి నుంచి తెచ్చుకొని తింటున్నారు. కొంతమంది విద్యార్థుల ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగా లేక టిఫిన్ బాక్సు తెచ్చుకోలేక ఆకలి తీర్చుకోడానికి అక్షయపాత్ర వారు పెట్టే భోజనాన్ని తింటూ సర్దుకుంటున్నారు. ఈ పరిస్థితి కేవలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు గొల్లపల్లి, లింగాపూర్, అచ్చంపేట్, నారాయణపూర్, తుజాల్‌పూర్, తిర్మలాపూర్, గిరిజన తండాల నుంచి విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారు. గతంలో గ్రామానికి చెందిన మహిళలు వంట చేసి, విద్యార్థులకు పెట్టేవారు. కానీ ప్రభుత్వం అందించే డబ్బులు సరిపోక పాఠశాలలో వండడం మానేశారు. పాఠశాల సిబ్బంది కోరిక మేరకు అక్షయపాత్ర వారు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారు.

డబ్బులు దండుకుంటున్న అక్షయపాత్ర

విద్యార్థుల హాజరుశాతం ప్రకారం అక్షయపాత్ర వారికి ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తున్నది. కానీ పాఠశాలలో విద్యార్థులు భోజనం చేయకున్నా వారు డబ్బులు మాత్రం దండుకుంటున్నారు. ఈ విషయంపై ఉపాధ్యాయులను అడగ్గా విద్యార్థులు తినలేక పోతున్నారని, వంటలు రుచిగా లేవని, అన్నం సరిగ్గా ఉడకడం లేదని చెబుతున్నారు. ఎన్నిసార్లు చెప్పినా భోజనం విషయంలో ఎలాంటి మార్పు లేదని వెల్లడించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నాని వాపోయారు.

బ్రాహ్మణపల్లి బడిలో ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనాన్ని తింటున్న విద్యార్థులు

డబ్బులు సరిపోకే ఇలాంటి భోజనం

ప్రభుత్వం అందించే డబ్బులు సరిపోకే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రూ.5.45, 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.8.17 ఒక్కో విద్యార్థి చొప్పున అక్షయపాత్ర అందిస్తున్నది. డబ్బులు సరిపోకే విద్యార్థులకు మెనూ సక్రమంగా అందించడం లేదు. ప్రభుత్వం మెనూ అమౌంట్ పెంచితే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తారని స్థానికులు పేర్కొంటున్నారు.

ఉడకని అన్నం తినేదెట్లా?

పలుకు అన్నం, సరిగ్గా ఉడకని అన్నం , మెత్తగా ఉన్న అన్నం పెడితే ఎట్లా తినాలి. అందుకే ఇంటి నుంచి టిఫిన్ బాక్సు తెచ్చుకుంటున్నా. అక్షయపాత్ర నుంచి వచ్చే భోజనం మంచిగ ఉండడం లేదు. వారు తెచ్చే భోజనం తినలేకపోతున్నం. అధికారులు పట్టించుకుని మంచి భోజనం అందించాలి.

- సారిక, విద్యార్థిని, పదో తరగతి

స్కూల్ భోజనం కుక్కలు కూడా తినవు..

స్కూల్లో పెట్టే మధ్యాహ్న భోజనాన్ని కుక్కలు కూడా తినవు. అంత మంచిగా ఉండదు. అన్నం బాగా లేక ఇంటి నుంచే టిఫిన్ తెచ్చుకుంటున్నా. కూర కూడా నీళ్లలాగా ఉంటది. అన్నం సరిగ్గా ఉడడం లేదు. తింటే కడుపు నొస్తున్నది. అధికారులు పట్టించుకుని మంచి భోజనం అందించాలి.

- సాయితేజ, విద్యార్థి, పదో తరగతి

క్వాలిటీ బియ్యం రావడం లేదు

ప్రభుత్వం నుంచి క్వాలిటీ బియ్యం రాకపోవడంతోనే అన్నం సరిగ్గా ఉడకడం లేదు. గతంలో కూడా చాలా ఫిర్యాదులు వచ్చా యి. ప్రస్తుతం నిబంధనలు మార్చారు. అవ న్నీ సెట్ అయ్యేవరకు సమయం పడుతుంది. సివిల్ సప్లయ్ నుంచి వచ్చే బియ్యాన్నే విద్యార్థులకు వడ్డిస్తున్నాం. పెద్దచింతకుంట గ్రామానికి కలెక్టర్ వచ్చినప్పుడు అక్కడికి నేను వెళ్లాను. అక్కడ కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెత్తగా ఉందని నన్ను అడగారు. ప్రభుత్వం అందించే బియ్యాన్నే మేము వండిస్తున్నామని చెప్పడంతో క్వాలిటీ చెక్ చేయాలని చెప్పారు. క్వాలిటీ చెక్ చేసినా రైస్ ఇలానే ఉంటుందని చెప్పాం. దీనిపై డీసీఎస్‌వోతో మాట్లాడతానని కలెక్టర్ చెప్పారు. పాఠశాలను విజిట్ చేసినప్పుడు మెనూ పాటించడం లేదని కేవలం అన్నం, పప్పు మాత్రమే ఉన్నాయని ప్రశ్నించగా మా దృష్టికి రాలేదని, మేనేజ్‌మెంట్‌తో మాట్లాడతానని అన్నారు.

-సంగప్ప, అక్షయ పాత్ర పీఆర్వో

కేసీఆర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తాం

రోడ్డు మ్యాప్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

రామాయంపేట, జూలై 10: కేసీఆర్ కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రామాయంపేటకు విచ్చేసిన ఆయన ముందుగా మెదక్, ఎల్కతుర్తి రోడ్డును పరిశీలించారు. తహసీల్ కార్యాలయంలో ఏసీసీ కలిసి కేసీఆర్ కాలనీ వాసులు తమ సమస్యలు విన్నవించారు. కేసీఆర్ కాలనీకి వెళ్లే రోడ్డును సర్వే చేపట్టి రోడ్డుకు హద్దులు పాతాలని తహసీల్దార్, సర్వేయర్, ఆర్ఐని ఏసీ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందుల తలెత్తకుండా మెదక్, ఎల్కతుర్తి జాతీయ రహదారిని నిర్మించాలన్నారు. అనంతరం తెలంగాణ మాడల్ స్కూల్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించారు. ఆయనతో మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ రజినీకుమారి, ఆర్ఐ రాజు తదితరులు ఉన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

శివ్వంపేట, జూలై 10: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీవో నాగేశ్వర్ అన్నారు. బుధవారం మండలంలోని దొంతి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి శంకర్‌గౌడ్, మేట్లు యాదగిరి, జ్యోతితో కలిసి 800 మొక్కలు నాటారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

రామాయంపేట, జూలై 10: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సీహెచ్‌సీ డాక్టర్ లింబాద్రి తెలిపారు. బుధవారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మోదీ ప్రవేశ పెట్టిన పథకాలపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్య కమంలో వైద్యులు హరిప్రియ, ప్రదీప్, సుకేశిని తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చిన్నశంకరంపేట, జూలై10: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని ఎస్సై నారాయణ తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేటలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు షీటీం కళాబృందంతో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినుల పట్ల అమర్యాదగా ప్రవర్తించకూడదని అన్నారు. ప్రతిఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలన్నారు.

యూనియన్ బ్యాంకు మేనేజర్‌కు సన్మానం

శివ్వంపేట, జూలై 10: మండలంలోని దొంతి గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంకు మేనేజర్ శిరీష బదిలీ అయ్యారు. దీంతో లయన్ డాక్టర్ సుబ్రమణ్యం ఆమెను ఘనంగా సన్మానించారు. కొత్తగా వచ్చిన బ్యాంకు మేనేజర్ అమృత బుధవారం బాధ్యతలు చేపట్టారు. బ్యాంకు సిబ్బంది రాహుల్ తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

కేజీబీవీలో సమస్యలు తెలుసుకుంటున్న ఓపెన్ స్కూల్ డైరెక్టర్ సోమిరెడ్డి

శివ్వంపేట, జూలై 10: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఓపెన్ స్కూల్స్ డైరెక్టర్ సోమిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కేజీబీవీని ఆయన సందర్శించారు. విద్యార్థులకు ఇంగ్లిష్‌లోనే విద్యా బోధన చేయాలని, వారు లైబ్రరీ బుక్స్ ఉపయోగించుకునేలా చూడాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎం ఈవో బుచ్యానాయక్, సీఆర్‌పీ రవీందర్ ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నిజాంపేట, జూలై 10: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ సురేశ్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక జడ్పీహెచ్ఎస్‌ను తహసీల్దార్ సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్ఞాలమాల, ఆర్ఐ గంగాధర్‌గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రైస్‌మిల్లుల్లో బియ్యం నిల్వలపై నిఘా

కోనాపూర్ రైస్‌మిల్‌లో స్టాక్‌ను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్సు విజిలెన్సు బృందం

రామాయంపేట, జూలై 10: రైస్‌మిల్లుల్లో బియ్యం నిల్వలపై నిఘా ఉంచినట్లు మెదక్ టాస్క్‌ఫోర్సు విజిలెన్సు ఎస్సై జంగయ్య, సివిల్ సప్లై డీఎం సుగుణాబాయి, డీటీసీఎస్ రాజేశ్వరి తెలిపారు. బుధవారం మండలంలోని కోనాపూర్‌లో నాగేంద్ర, శ్రీనివాస్ రైస్ మిల్లులను టాస్కుఫోర్సు విజిలెన్సు తనిఖీచేశారు. విజిలెన్స్ టాస్క్‌ఫోర్సు కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రైస్‌మిల్లుల్లోని బియ్యం స్టాక్‌ను పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు రికార్డుల్లో నిల్వలను ఎక్కించాలన్నారు. విజిలెన్స్, టాస్క్‌ఫోర్సు సిబ్బంది వెంట సీఏ ప్రశాంత్, రామాయంపేట తహసీల్దార్ రజినికుమారి, ఆర్ఐ రాజు తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్యుల ఆషాఢమాస వన భోజనాలు

రామాయంపేట, జూలై 10: రామాయంపేటలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యం లో ఆషాఢమాస వనభోజనాలను బుధవా రం జరుపుకొన్నారు. అధ్యక్షురాలు శ్రీవాణి, కార్యదర్శి బొమ్మెర్ల లావణ్య, గుండు శ్యామల, కొండూరి మాలిక పాల్గొన్నారు.

'అమ్మ ఆదర్శ' పనులు పూర్తి చేయాలి

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి: డీఈవో రాధాకిషన్

వెల్దుర్తి, జూలై 10: అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను ఐదు రోజుల్లోగా పూర్తి చేయాలని డీఈవో రాధాకిషన్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పులింగాపూర్ ప్రాథమిక పాఠశాల, వెల్దుర్తి కస్తూర్బా గాంధీ పాఠశాలలను సందర్శించారు. స్థానిక ఎంఆర్‌సీలో ఎంఈవో యాదగిరితో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు 90 శాతం పూర్తి అయ్యాయయన్నారు. ఇప్పటివరకు 75శాతం నిధులు విడుదల చేశామని, పనులు పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లించాలని కలెక్టర్ ఆదేశించారన్నారు. ఉప్పులింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తక్కువగా రావడంతో వారి ఇంటికెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చేలా కృషి చేయాలన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

వెల్దుర్తి జడ్పీహెచ్ఎస్‌లో 2023-24 సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ప్రథమ , ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు వెల్దుర్తికి చెందిన నరేందర్ తన తండ్రి జ్ఞాపకార్థం మేరకు నగదు అందజేశారు. డీఈవో వెంట వెల్దుర్తి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సాంబయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత

మెదక్ మున్సిపాలిటీ, జూలై 10: నేషనల్ గ్రీన్ కోర్స్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో భూమి పునరుద్ధరణ, ఎడారికరణ, కరువు నివారణ, కవిత్వం, పోస్టర్ మెకింగ్ అనే అంశాల్లో బుధవారం జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 150 మంది విద్యార్థులు పాల్గొన్నారని గ్రీన్ కోర్స్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులను డీఈవో రాధాకిషన్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రామాయంపేట, జూలై 10: పాఠశాలల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్‌వో శ్రీరాం తెలిపారు. బుధవారం మున్సిపాలిటీలోని కోమటిపల్లిలో ఉన్న తెలంగాణ మాడల్ స్కూల్, కళాశాల పరిసరాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ విద్యార్థులకు మంచి ఆహారం అందించాలన్నారు. పాఠశాలలో పరిసరాలు బాగుంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. మాడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతోనే రామాయంపేట, డి.ధర్మారం వైద్య సిబ్బందిని అలర్ట్ చేశామన్నారు. మెను ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ నవీన్, సీహెచ్‌సీ వైద్యులు లింబాద్రి, హరిప్రియ పాల్గొన్నారు.

ఝూన్సీ లింగాపూర్‌లో చిరుత సంచారం

రామాయంపేట, జూలై 10: మండలంలోని ఝూన్సీ లింగాపూర్ గ్రామంలో చిరుత పాడిగేదెపై దాడి చేసి, తినేసిన ఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. అదే గ్రామానికి చెందిన ఇప్ప రాజు తన పశువులను వ్యవసాయ బావి వద్ద కొట్టంలో ఉంచి, రాత్రి ఇంటికెళ్లాడు. ఎప్పటిలాగే ఉదయం పశువుల కొట్టం వద్దకు వెళ్లే సరికి పాడిగేదె బయట పడి ఉన్నది. ఈ విషయం గ్రామస్తులకు తోటి రైతులకు చెప్పడంతో అక్కడికెళ్లి చూసి చిరుత దాడి చేసినట్లు నిర్ధారించారు. గతేడాది క్రితం ఇదే సీజన్‌లో కనిపించిన చిరుత మళ్లీ సంవత్సర కాలంగా కనిపించలేదని, ఇప్పుడు కనబడడంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. చిరుతను పట్టుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రెండు దుకాణాల్లో చోరీ

రామాయంపేట, జూలై 10: రెండు దుకాణాల్లో చోరీ జరిగిన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కామారెడ్డి జాతీయ రహదారిపై బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని మణికంఠ టైల్స్ స్టోన్ దుకాణంలో రేకులు తొలిగించి అందులోని బీరువా పగలగొట్టి రూ.27వేల నగదు ఎత్తుకెళ్లారు. దీంతోపాటు దుకాణంలోని టీవీ కూడా ఎత్తుకెళ్లారు. పక్కనే ఉన్న టీ పాయింట్ తాళాలు పగలగొట్టి రూ.5 వేలు, మిక్సీ ఎత్తుకెళ్లారు. పోలీసులు ఘటనా స్థలానికి విచ్చేసి పంచనామా చేశారు. క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించారు. దుకాణ యజమాని బొద్దుల సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టిన రోజు



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న మల్లన్న సేన సభ్యులు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 10: మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. బుధవారం మల్లన్న సేన ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో కేక్ కట్ చేశారు. అనంతరం దవాఖానలో అన్నదానం, సంధ్యా నిలయంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్‌గౌడ్, నర్సింలు, సంగ శ్రీకాంత్, ప్రసాద్ యాదవ్, విజయ్, ముకుందం, మదన్‌గౌడ్, గణేశ్ పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి: సీఐటీయూ

మెదక్‌లో ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు

మెదక్, జూలై 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలుచేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు సంతోష్ డిమాండ్ చేశారు. కార్మికుల కోర్కెల దినం సందర్భంగా బుధవారం మెదక్‌లోని పోస్టాఫీస్ చౌరస్తాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ లచ్చాగౌడ్, సత్యం, స్వప్న, లలిత, దుర్గాబాయి, సావిత్రి, అనసూయ, స్వరూప, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నరు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి: సీఐటీయూ

నర్సాపూర్, జూలై 10: కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలుచేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. నర్సాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, మున్సిపల్ జిల్లా అధ్యక్షురాలు పుష్ప, కార్మికులు అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలివ్వాలి

రామాయంపేట, జూలై 10: పంచాయతీ కార్మికులకు జీతాలివ్వాలని సీఐటీయూ నాయకురాలు బాలమణి డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు తహసీల్ కార్యాలయానికి చేరుకుని ధర్నా చేసి, వినతి పత్రం అందజేశారు.

కార్మికులు, ఆశల సమస్యలు పరిష్కరించాలి

శివ్వంపేట, జూలై 10: కార్మికుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని శివ్వంపేటలో తూప్రాన్-నర్సాపూర్ ప్రధాన రహదారిపై పంచాయతీ కార్మికులు, ఆశవర్కర్లు రాస్తారోకో చేశారు. శివ్వంపేటలో ఇంటింటికీ తిరుగుతూ